# కాంగ్రెస్ గ్యారంటీలకు వారంటీ లేదు

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పూడూరు, అక్టోబర్ 19: తెలంగాణ రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. గురువారం పూడూరు మండలం మన్నెగూడ జేకే ఫంక్షన్ హాల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి నియోజక వర్గంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడంతో పాటు పలు అభివృద్ధి పనులను చేసినట్లు గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు సరఫరా చేయడంతో మహిళలకు ఇబ్బందులు తప్పాయని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు బీమా, రైతు బంధు, వృద్ధులకు పింఛన్లు , కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ వంటి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మరోసారి అధికారం అప్పగిస్తే మ్యానిఫెస్టోలోని అంశాలతో పాటు మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు ఎలాంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా పని చేసి విజయానికి కృషి చేయాలని పిలుపునిచారు. కాంగ్రెస్ , బీజేపీలు చెప్పే మాయ మాటలకు మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు నాయకులు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలను మోసం చేసే ప్రయత్నమన్నారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదన్నారు. కాంగ్రెస్ ఇస్తున్న గ్యారంటీకి ఎలాంటి వారంటి లేదన్నారు. సమావేశానికి ముందుగా మన్నెగూడ చౌరస్తా నుంచి పార్టీ నాయ కులు, కార్యకర్తలు భారీ ర్యాలీ తీశారు. కష్టపడి పార్టీని గెలిపిస్తే రాబోయే రోజుల్లో అందరికీ పలు అవకాశాలు దక్కుతాయని తెలిపారు. కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ మేఘమాల, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కె.అనిల్‌రెడ్డి, రైతుల బంధు సమితి మండల కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, అజీం, రాంరెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి, సర్పంచ్‌లు వినోద్‌గౌడ్, శ్రీధర్‌గుప్తా, గోవర్ధన్‌రెడ్డి, సైయాద్ అధిల్, నర్సింహారెడ్డి, ఎ.వెంకటయ్య, ఉప సర్పంచ్ టి.రాజేందర్, సత్యనారాయణరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, మహిళలు తదితరులు ఉన్నారు.



సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

# అభివృద్ధి, సంక్షేమమే ఆయుధాలు

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు, అక్టోబర్ 19: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఇంటింటికీ చేరుతున్నాయని తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పి.రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం గొట్లపల్లి గేటు సమీపంలో తాండూరు (మున్సిపల్) పట్టణం బీఆర్ ఎస్ ఎన్నికల శంఖారావం సభను నిర్వహించారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని పరిధిలోని 36 వార్డుల నుంచి వేలాది సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు. తాండూరు పట్టణానికి చెందిన షహజాది బేగం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ఆశీర్వదిస్తూ ఎన్నికల ఖర్చుకోసం అభిమానంతో పెన్షన్ డబ్బులను విరాళంగా అందజేసీ బీఆర్ఎస్‌పై ఉన్న మక్కువను చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లా డుతూ ప్రాణాలు లెక్కచేయకుండా కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పరిపాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి జరుగుతున్నదన్నారు. తాండూరు పక్కనే ఉన్న కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ప్రజా సంక్షేమ పథకాలు లేవ న్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌తోనే భారతదేశం అభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమన్నారు. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల్లో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించినట్లు తెలిపారు. తాండూరు పట్టణ అభివృద్ధి పనులకు రూ.1191.86 కోట్లు, తాండూరు మండలంలో అభివృద్ధి పనులకు రూ.236.14 కోట్లు, యాలాల మండలం లో అభివృద్ధి పనులకు రూ. 97.77 కోట్లు, బషీరాబాద్ మండలంలో అభివృద్ధి పనులకు రూ. 68.18 కోట్లు, పెద్దేముల్ మండలం అభివృద్ధి పనులకు రూ.78.54 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 'కారు' గుర్తుకు ఓటు వేసి మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అందరూ గర్వపడేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజూగౌడ్ మాట్లాడుతూ మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ దక్షిణ భారతదేశంలో చరిత్రను సృష్టిస్తారని పేర్కొన్నారు. వడ్ల కల్లాలప్పుడు అడుక్కుతినే వాళ్లలా.. ఎన్నికలు రాగానే కొందరు కొత్త బిచ్చాగాళ్లు తాండూరుకు ఓట్ల కోసం వచ్చారని ఎద్దేవా చేశారు. ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసే కాంగ్రెస్, బీజేపీ మాటలు ప్రజలు నమ్మరాదని సూచించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరుణం పురుషోత్తం రావు, పి.శ్రీశైల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌ను తట్టు కొని నిలబడే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదన్నారు. ఇప్పుడున్న అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు సాధించి ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వంను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దీప, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణ, వైస్ చైర్మన్ ఉమాశంకర్, పీఏసీఎస్ చైర్మన్ రవిగౌడ్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు నర్సిం హులు, శ్రీనివాస్‌చారి, సంతోష్‌గౌడ్, బీఆర్ఎస్ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు సంగీత ఠాకూర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ, ఫ్లోర్‌లీడర్ శోభారాణి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో కళాకారుల ఆటపాట



ఎన్నికల శంఖారావం సభకు హాజరైన మహిళలు

## కారెక్కిన కాంగ్రెస్ నాయకులు..



దోమ, అక్టోబర్ 19: మండల పరిధిలోని దాదాపూర్ గ్రామానికి చెందిన గురుప్రసాద్‌గౌడ్, రాములు, వెంకటయ్య, ఆశప్ప, ఆంజనేయులుగౌడ్ తది తర కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగిరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు దస్తయ్య, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని అనుసరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి

పరిగి టౌన్, అక్టోబర్ 19 : ఎన్నికల నియమావళిని అనుసరించి రాజకీయ నాయకులు ప్రచారం చేసుకోవాలని డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి సూచించారు. గురువారం పరిగిలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం కోసం సువిధ యాప్ ద్వారా అనుమతి పొందాలని చెప్పారు. ఎన్నికల నిబం ధనలను పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమం లో సీఐ వెంకట్రామయ్య, ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

**దోమ:** ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సీఐ వెంకటరామయ్య అన్నారు. గురువా రం దోమ పోలీసుస్టేషన్ ఆవరణలో వివిధ పార్టీల నాయకులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కుల పెద్దలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. సభలు సమావేశాలు జరుపుకునేందుకు సీ– విజిల్ యాప్ లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే సత్వర అనుమతులు లభిస్తాయ న్నారు. కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అతిక్రమిస్తే శిక్షార్హులు అవుతారన్నారు.ఈ కార్యక్ర కమంలో ఎస్ఐ రవిగౌడ్, వైస్ ఎంపీపీ మల్లేశం, సర్పంచ్‌ల సంఘం అధ్య క్షుడు రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు రాంరెడ్డి, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



నాయకులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

## నేడు మండల సర్వసభ్య సమావేశం

పెద్దేముల్, అక్టోబర్ 19: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం11 గంటలకు ఎంపీపీ అనురాధా రమేశ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మప్ప గురువా రం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల ప్రాదేశిక నియోజక వర్గపు సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, మండలస్థాయి, డివిజనల్, జిల్లాస్థాయి అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు..



పరిగి, అక్టోబర్ 19: పరిగిలో గురువారం బతుకమ్మ సంబు రాలు అత్యంత ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పెద్ద బతుకమ్మలతో ఆడుతూ పాడు తూ అట్టహాసంగా సంబురాలు జరి పారు. పట్టణంలోని బహార్‌పేట్ నుంచి బతుకమ్మల ఊరేగింపు నిర్వహించారు.